# AIIMS Bibinagar Launches radio for health awareness.

# AIIMS Bibinagar launches radio for health awareness

P. SRINIVAS | DC
NALGONDA, APRIL 28

The All India Institute of Medical Sciences Bibinagar has launched its community radio station (CRS) at 89.6 FM, dedicated to public health awareness and community engagement, becoming the first AIIMS to do so. The station was inaugurated on the campus by AIIMS executive director Prof. Amita Aggarwal.

Speaking on the occasion, Prof. Aggarwal said the radio station had been established with the support of the Union ministry of communications, with the objective of strengthening health communication and expanding outreach services.

**• "DIAL A DOCTOR" would be introduced to provide listeners with direct access to expert medical guidance, helping them clarify health-related queries.**

The station covers an approximate 10-kilometre radius around AIIMS Bibinagar. It will broadcast public health awareness programmes, health education sessions, disease prevention messages and important community updates for the benefit of the public.CRS operational committee chairperson Dr A.S. Subathra said special interactive programmes such as "Dial a Doctor" would be introduced to provide listeners with direct access to expert medical guidance, helping them clarify health-related queries and stay informed about preventive healthcare measures.

She said regular community updates and health promotion programmes would also be aired to improve awareness of key health issues and healthy lifestyle practices. Residents in the coverage area have been encouraged to tune in to 89.6 FM for reliable health information and community-focused programmes.



Executive director Prof. Amita Aggarwal inaugurates the Community Radio Station at AIIMS Bibinagar on Tuesday.




## ప్రజాఆరోగ్య కమ్యూనిటీ రేడియో స్టేషన్ 89.6FM ప్రారంభించిన ఎయిమ్స్ డైరెక్టర్

బీబీనగర్ ఎయిమ్స్ లో ప్రజా ఆరోగ్యం అవగాహనను పెంచడానికి కమ్యూనిటీ రేడియో స్టేషన్ 89.6 FMను,భారతదేశంలో కమ్యూనిటీ రేడియో స్టేషన్ ఏర్పాటు దేశంలో మొదటి ఎయిమ్స్ మారింది.ఎయిమ్స్ డైరెక్టర్ అమితా అగర్వాల్ చేతుల మీదగా ప్రారంభించారు, ఈ సందర్భంగా మాట్లాడుతు ప్రజా ఆరోగ్య సమస్యల కోసం అని అన్నారు, ఈ రేడియో 10కిలోమీటర్స్ వరకు వస్తుంది అని అన్నారు. ఈ కార్యక్రమం లో ఎయిమ్స్ సిబ్బంది పాల్గొన్నారు.

ఆంధ్రప్రభ

# ప్రజారోగ్య అవగాహనకు ఏఐఐఎంఎస్ ముందడుగు



ప్రారంభిస్తున్న ఎయిమ్స్ డైరెక్టర్ అమితా అగర్వాల్



పరిశీలిస్తున్న ఎయిమ్స్ డైరెక్టర్, వైద్యులు

- బీబీనగర్ ఎయిమ్స్‌లో 89.6ఎఫ్‌ఎం కమ్యూనిటీ రేడియో ప్రారంభం
- ప్రజలతో ప్రత్యక్షంగా అనుసంధానం పెంచడమే ప్రధాన ఉద్దేశ్యం
- ప్రజలు నేరుగా వైద్యనిపుణులతో మాట్లాడే అవకాశం

బీబీనగర్ ఏప్రిల్ 28(ఆంధ్రప్రభ) : ప్రజారోగ్య అవగాహనను పెంపొందించేందుకు బీబీనగర్‌లోని ఏఐఐఎంఎస్ (ఎయిమ్స్) ఆధ్వర్యంలో 89.6 ఎఫ్‌ఎం కమ్యూనిటీ రేడియో స్టేషన్‌ను ప్రారంభించారు. దేశంలోని ఏఐఐఎంఎస్‌లలో తొలిసారిగా కమ్యూనిటీ రేడియో ఏర్పాటు చేయడం విశేషమని సంస్థ అధికారులు తెలిపారు.ఈ కమ్యూనిటీ రేడియో స్టేషన్‌ను ఏఐఐఎంఎస్ బీబీనగర్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ప్రొఫెసర్ డా. అమితా అగర్వాల్ అధ్యక్షతన, సంస్థ అధ్యక్షుడు డా. చంద్రశేఖర్ మేశ్రామ్, మెడికల్ సూపరింటెండెంట్ ప్రొఫెసర్ డా.మహేశ్వర్ లక్కిరెడ్డి సమక్షంలో సంయుక్తంగా ప్రారంభించారు. ప్రజలకు ఆరోగ్య సమాచారాన్ని చేరవేయడంలో ఈ రేడియో కీలక పాత్ర పోషిస్తుందని వారు తెలిపారు. కమ్యూనికేషన్స్ మంత్రిత్వ శాఖ సహకారంతో ఏర్పాటు చేసిన ఈ రేడియో 89.6 ఎఫ్‌ఎం తరంగదైర్ఘ్యంలో ప్రసారమవుతూ, ఏఐఐఎంఎస్ బీబీనగర్ పరిసర ప్రాంతాల్లో సుమారు 10 కిలోమీటర్ల పరిధిలో అందుబాటులో ఉంటుంది. ప్రజారోగ్య అవగాహన కార్యక్రమాలు, ఆరోగ్య విద్య, వ్యాధుల నివారణపై సందేశాలు, సమాజానికి అవసరమైన ముఖ్యమైన సమాచారాన్ని ఈ రేడియో ద్వారా ప్రసా రం చేయనున్నట్లు అధికా రులు తెలిపారు. కమ్యూనిటీ రేడియో ఆపరేషనల్ కమిటీ చైర్‌పర్సన్ డా. ఎ.ఎస్. సుభాత్ర మాట్లాడుతూ, ''డయల్ ఎ డాక్టర్'' వంటి ప్రత్యేక కార్యక్రమాలను ప్రవేశపెట్టి ప్రజలకు నేరుగా వైద్య నిపుణులతో మాట్లాడే అవకాశం కల్పించ నున్నట్లు తెలిపారు. ఆరోగ్య సమస్యలపై సందేహాలను నివృత్తి చేసుకునేలా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.ఈ కమ్యూనిటీ రేడియో ద్వారా ప్రజల్లో ఆరోగ్య సాక్షరత పెంపొందించి, వ్యాధుల నివారణపై అవగాహన కల్పించడమే ప్రధాన లక్ష్యమని ఏఐఐఎంఎస్ అధికారులు తెలిపారు. 89.6 ఎఫ్‌ఎం పరిధిలో నివసించే ప్రజలు ఈ ప్రసారాలను వినాలని కోరారు.

29/04/2026 | Nalgonda | Page : 11
Source : https://epaper.prabhanews.com

వార్త
29 Apr 2026 - Page 1



# బీబీ నగర్ ఎయిమ్స్‌లో.. వైద్య సేవలను ప్రజలకు చేరువ చేసేందుకు కృషి

- ఎయిమ్స్ డైరెక్టర్ అమితా అగర్వాల్
- రేడియో 89.6 ఎఫ్ఎం స్టేషన్ ప్రారంభం
- 10 కి.మీ పరిధిలో సేవలు
- వైద్య రంగ సేవలందించడంలో మైలురాయిగా ఎయిమ్స్

బీబీనగర్, ఏప్రిల్ 28 ప్రభాతవార్త : వైద్య సేవలను ప్రజలకు చేరువ చేసేందుకు, సమాజ ఆరోగ్య అవసరాలను తీర్చడంలో బీబీనగర్ ఎయిమ్స్ మైలురాయిగా నిలుస్తుందని ఎయిమ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అమితా అగర్వాల్ అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండల కేంద్రంలోని ఎయిమ్స్ ఆస్పత్రిలో ప్రజారోగ్య అవగాహన పెంపొందించేందుకు 89.6 ఎఫ్ఎం కమ్యూనిటీ రేడియో స్టేషన్ మంగళవారం ఎయిమ్స్ ప్రెసిడెంట్ డాక్టర్ చంద్రశేఖర్ మేప్రామ్, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ మహేశ్వర్ లక్కిరెడ్డి లతో కలిసి ఎయిమ్స్ డైరెక్టర్ అమితా అగర్వాల్ లాంఛనంగా సంయుక్తంగా ప్రారంభించారు.

2లో...

ఈ సందర్భంగా ఎయిమ్స్ డైరెక్టర్ అమితా అగర్వాల్ మాట్లాడుతూ ప్రజారోగ్య అవగాహన, సమాజ భాగస్వామ్యాన్ని పెంపొందించే లక్ష్యంతో కమ్యూనిటీ రేడియో స్టేషన్‌ను

